క్లుప్తంగా

రెంటచింతలలో 46.4 మి.మీ.ల వర్షపాతం

రెంటచింతల: రెంటచింతలలో సోమవారం తెల్లవారు జాము 2 గంటల నుంచి 5 గంటల వరకు కురిసిన వర్షానికి 46.4 మి.మీ.ల వర్షపాతం నమోదైనట్లు కాంట్రాక్ట్ సుపర్‌వైజర్ బద్దిగం ఈశ్వర్‌రెడ్డి తెలిపారు. కొంత కాలంగా తీవ్రమైన ఎండల కారణంగా అల్లాడిపోయిన గ్రామస్తులు ఒక్కసారిగా వాతావర ణం చల్లబ డటంతో కొంత వరకు ఉపశమనం పొందారు. కల్లాలలో ఉన్న మిర్చిపంటను కాపాడుకోవడా నికి రైతులు ఉరుకులు పరుగులు పెడుతూ కల్లాలపై పట్టలను కప్పుకున్నారు.

జూనియర్ సివిల్ జడ్జిగా బాధ్యతలు స్వీకరించిన షర్మిల

గురజాల: జూనియర్ విల్ జడ్జిగా డి షర్మిల సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు జూనియర్ సివిల్‌గా విధులు నిర్వహిం చిన కె మంజులతా కడప జిల్లాకు బదిలీపై వెళ్లారు. డి షర్మిల కర్నూలులో ప్రిన్సిపల్ జూని యర్ సివిల్ జడ్జిగా విధులు నిర్వహిస్తూ సాధా రణ బదిలీపై గురజాలకు వచ్చారు. నూతనంగా బదిలీపై వచ్చి విధులు నిర్వహించిన డి షర్మిల 10వ అదనపు జిల్లా జడ్జి జి వెంకటేశ్వర్లు, సీని యర్ సివిల్ జడ్జి బిఎల్‌వి శేషాద్రిలను మర్యాద పూర్వకంగా కలిశారు. ఆనంతరం బాధ్యతలు స్వీకరించిన షర్మిలను న్యాయవాదులు, సిబ్బం ది కలిసి అభినందనలు తెలిపారు.

కాకిరాల అటవీ ప్రాంతంలో పులి

దుర్గి: గత కొన్ని రోజుల క్రితం నల్లమల అటవీ ప్రాంతంలో సంచరిస్తున్న పెద్దపులి దాడిలో మృతి చెందిన ఆవు ఘటన మరవక ముందే మరో సంఘటన చోటుచేసుకుంది. మండల పరిధిలోని కాకిరాల అటవీ ప్రాంతంలో మన్నయ్యకుంట సమీపంలో రెండు గేదెలను పెద్దపులి గాయపరిచినట్లు గ్రామస్తులు తెలి పారు. కాకిరాల గ్రామానికి చెందిన పొట్లూరి నారాయణ, ఆరికట్ల లక్ష్మారెడ్డి గేదెలను గాయ పరిచినట్లు పశువుల కాపరి వెంకయ్య తెలి పారు. విషయం తెలుసుకుని గాలింపు చర్యలు చేపట్టి సమాచారాన్ని అటవీ శాఖ అధికారు లకు తెలిపారు. విషయం తెలుసుకున్న అధికా రులు పరిసర ప్రాంతాన్ని పరిశీలించి పెద్దపులి ఆనవాళ్ళు కనిపించలేదని కాకిరాల ఫారెస్టు బీట్ ఆఫీసర్ టి వెంకయ్య సాక్షికి తెలిపారు. ఆందోళనలో ఉన్న గ్రామస్తులు తమ గేదెలను పెద్దపులి గాయపరిచిందని అధికారులకు వివ రించారు. అటవీ శాఖాధికారులు గ్రామస్తులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి పూర్తిస్థా యిలో నిఘా ఏర్పాటు చేసి రక్షణ చర్యలు చేప డతామని గ్రామస్థులకు తెలిపారు. అదే విధం గా గ్రామానికి చెందిన కనకరాజు, మరియదా సుకు చెందిన గేదె, దూడ కనిపించటం లేదని తెలపటంతో గ్రామస్తులతో భయం ఆందోళన వ్యక్తం వుతుంది. సంబంధిత ఉన్నతాధికా రులు తక్షణమే పెద్దపుల్లి సంచరించే ప్రాంతా లను గుర్తించి దాని దాడి నుంచి తమకు రక్షణ కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

పింఛన్ ఆనందాలు పంఛెన్



పిడుగురాళ్ల: పట్టణంలోని 33 వార్డుల్లో 17 సచివాలయ పరిధిలో ఉదయానే వలంటీర్లు ఇంటి తలుపు తట్టి పింఛన్ పంపిణీ చేశారు. అదేవిధంగా 10వ వార్డులో లఘువరపు కృష్ణ మూర్తి, అతని మనవకుడు పవన్‌కుమార్ ఉదయానే పింఛన్ అందజేశారు. లఘువరపు కృష్ణమూర్తి డయాలసిస్ పింఛన్ రూ. 10 వేలు, మనవడు పవన్‌కుమార్ తలసెమియా పింఛన్ 10 వేలు రావటంతో వారు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. గతంలో ఏ ప్రభుత్వం మా వైపు చూడలేదని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి గురించి ఆలోచించి ఇంత సహాయం చేయడం ఎంతో ఆనందంగా ఉందని, ఆయనకు ఎప్పటికి రుణ పడి ఉంటామని తెలియజేశారు.

పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు

ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

మాచర్ల: రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి కుటుంబా నికి పార్టీలకు అతీతంగా మేలు చేయటమే లక్ష్యంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని, అందులో భాగంగానే అనేక సంక్షేమ పథకాలను ప్రతి పేద కుటుంబానికి అందించటం జరుగుతుందని బాపట్ల ఎంపి నందిగం సురేష్, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణా రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని 26వ వార్డు సచివాలయ పరిధిలో వార్డు కౌన్సిలర్ షేక్ దస్తగిరి ఆధ్వర్యంలో ఎంపీ నందిగం, ప్రభుత్వ విప్ పిఆర్కేలు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ నం దిగం, ప్రభుత్వ విప్ పిఆర్కేలు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలతో పాటు అన్నీ వర్గా లకు మేలు చేసే సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. అందులో భాగంగానే పేదలం



కరపత్రాన్ని అందజేస్తున్న ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, బాపట్ల ఎంపి నందిగం సురేష్

దరికీ ఏదో ఒక సంక్షేమ పథకాన్ని అందించి పేద కుటుంబాల్లో వెలుగు నింపుతున్నారన్నారు. రాబోయే రోజుల్లోనూ ప్రతి గడపకు సీఎం జగన్ మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలోనే మేలు జరుగుతుందని, ప్రతి పథకం కొనసాగుతుందని చెప్పారు. గత నాలుగు సంవత్సరాలుగా ప్రభుత్వం అందజేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వానికి అండగా నిలబడి మరోసారి సీఎం జగన్‌కు జేజేలు పలకాలని ఎంపి, ప్రభుత్వ విప్‌లు కోరారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డి, మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్‌లు తురక కిషోర్, వైస్ చైర్మన్ పోలూరి నరసింహారావు, బత్తుల ఏడుకొండలు, అబ్దుల్ జలీల్, యాదవ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కామనబోయిన కోటయ్య, గ్రీనరీ అండ్ బ్యూటీషియన్ రాష్ట్ర డైరెక్టర్ ఉప్ప లపాటి జాని, లెదర్ కార్పోరేషన్ డైరెక్టర్ బూదాల మరియమ్మ, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ యర బోతుల శ్రీనివాసరావుతో పాటు, కౌన్సిలర్లు 26వ వార్డు కౌన్సిలర్ షేక్ దస్తగిరి, పోలా శ్రీను, చంద్ర కుమార్, తేరాల సిద్దయ్య, మందా సంతోష్, ఎస్ శ్రీనివాస్, మాచర్ల చిన ఏసోబు, బి నరసింహా రావు, షేక్ సుభాని, కరిముల్లా, మస్తాన్, కో ఆప్షన్ మెంబర్‌లు అల్లి జీవన్, అనంతరావమ్మ, యాసిన్, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే స్పందన

ఎంపీడీఓ షేక్ గౌసియా బేగం

పాలువాయి(రెంటచింతల): గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరి ష్కరించి వారికి మెరుగైన సేవలు అంధించాలనే లక్ష్యంతో గ్రామంలో స్పందన కార్యక్రమాన్ని నిర్వ హించినట్లు ఎంపీడీఓ షేక్ గౌసియా బేగం అన్నారు. సోమవారం మండల పరిధిలోని పాలు వాయి గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన స్పందన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లా డారు. గ్రామాల్లోని ప్రజల సమస్యల పరిష్కారం కోసం మండల కేంద్రానికి వెళ్లకుండా జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ ఆదేశాల మేరకు వారివారి గ్రామాల్లోనే మండల స్థాయి అధికారులు పరిష్క రించేందుకు ఈ స్పందన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పాలువాయి గ్రామంలో స్పందన కార్యక్రమాన్ని నిర్వహించగా ఓ మహిళ విక లాంగుల సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నట్లు, ఆమె వివరాలు మొత్తం తీసుకున్నామని తెలిపారు. స్లాట్ ఓపెన్ అయినవెంటనే ఆమె సమస్యను పరి ష్కరించడం జరుగుతందన్నారు. కార్యక్రమంలో పీఆర్ఏఈ పాశం శ్రీనివాసరెడ్డి, ఆర్‌డబ్ల్యూస్ ఏఈ కొత్తా నరేంద్రారెడ్డి, ఏపి ట్రాన్స్‌కో ఏఈ షేక్ మస్తాన్ వలి, హౌసింగ్ ఏఈ సి.శ్రీనివాసరావు, అంగన్‌వాడి సూపర్‌వైజర్ మహాలక్ష్మమ్మ, ఏపిఎం చినబాబు, వివిధ శాఖాధికారులు పాల్గొన్నారు.



స్పందన కార్యక్రమంలో సమస్యను తెలుసుకుంటున్న ఎంపీడీఓ షేక్ గౌసియా బేగం

మాచర్ల రూరల్: ప్రజా సమస్యలను తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కరించేందుకు గ్రామ సచివా లయాల్లో స్పందన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ రమేష్‌కు మార్ కోరారు. సోమవారం మండలంలోని తాళ్ళప




గ్రామ సచివాలయంలో స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న తహసీల్దార్ రమేష్‌కుమార్

ల్లి గ్రామంలోని సచివాలయంలో స్పందన కార్యక్ర మాన్ని నిర్వహించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంత ప్రజలు తమ ప్రాంతాల్లోని సమస్యలను పరిష్కరిం చేందుకు స్పందన కార్యక్రమం ఎంతగానో ఉపయో గపడుతుందని, దీనిని రైతులు, రైతు కూలీలు, ప్రజలు సద్వినియోగపర్చుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామంలో 10 అర్జీలు ప్రజలందిం చగా వాటిని అక్కడికక్కడే పరిష్కరించినట్లు పేర్కొ న్నారు. కార్యక్రమంలో ఆర్ఐ ఫణీంద్ర కుమార్, సర్పంచ్ గాలయ్య, వీఆర్ఓ జలీల్, కార్యదర్శి ఆవుల వెంకట్రామయ్య తదితరులున్నారు.

రెండవ రోజుకు చేరిన ప్రతిష్ట మహోత్సవాలు

గురజాల : పల్నాటి ప్రాంతం ఆరాధ్య దైవం పల్నాటి యాదాద్రిగా పేరొందిన శ్రీ భూ సమేత నరసింహస్వామి దేవాలయ ప్రతిష్ట మహోత్సవ వేడుకలు రెండవ రోజు సోమవారం ఘనంగా నిర్వ హించారు. గురజాల నగర పంచాయతీ జంగమహే శ్వరపురంలో రైల్వే గేటు సమీపంలో నూతనంగా నిర్మాణం చేపట్టిన దేవాలయం ప్రతిష్ట మహోత్సవ వేడుకల్లో రెండవ రోజు వేకువ జామునుంచి ప్రారం భమైయ్యాయి. విశ్వక్సేన పూజ, పుణ్యావహచ నము, పంచగ వ్యాధి వాసము, ద్వాదశ కలశ స్నప నము, నిత్యహోమములు, కుంభార్చన, యాగశాల బలిహరణము, నీరాజన మంత్రపుష్పములు ,సాయంత్రం వేళ చతుర్వేద పారాయణము, ద్రవిడ ప్రభంధ పారాయణము, సకల దేవతా హోమము, చతుస్థాన అర్చనలు, బలిహరణము, సకల దేవతా హోమము, చతుస్థాన అర్చనలు, బలిహరణముల, మంత్రపుష్పముతో రెండవ రోజు పూజా కార్యక్ర మాలు పూర్తయ్యాయి. తిరుమల తిరుపతి దేవస్థాన వేద పండితులచే మంత్రోచ్చరణ నడుమ ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. యాగశాలలో పలువురు దంపతులు కూర్చున యాగ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఆనంతరం భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమాలను ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అర్చకులు కారంపూడి రాఘవ



హోమంలో పాల్గొన్న భక్తులు

చార్యులు, వేణుగోపాలాచార్యులు పాల్గొన్నారు.

మిట్టగుడిపాడు(రెంటచింతల): మండలంలోని మిట్టగుడిపాడు గ్రామంలో వేంచేసిన నాగేశ్వర స్వామి ఆలయంలో, వీరాంజనేయస్వామి ఆల యంలో, రామాలయంలో వివిధ దేవతామూర్తుల విగ్రహాల ప్రతిష్ట మహోత్సవములు సోమవారం భక్తిశ్రద్ధలతో ప్రారంభించారు. బ్రహ్మశ్రీ సాగి నర సింహమూర్తి, బ్రహ్మశ్రీ వెల్లటూరి నాగేశ్వరశర్మ ఆధ్వర్యంలో ఉదయం 8గం.లకు మంగళవాయిద్య ములతో వేదస్వస్తితో గ్రామప్రదిక్షిణము, యాగశాల ప్రవేశము, విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవా చనము, దీక్షాధారణ, పంచగవ్యప్రాసన, తీర్థసంగ్ర హనము, యాగశాల సంస్కారము, అఖండస్థా పన, వాస్తు మంటపారాధన, అగ్ని ప్రతిష్ఠాపనము జరిపించారు.

బైకు అదుపు తప్పి వ్యక్తికి గాయాలు

దుర్గి: మండల పరిధిలోని అడిగొప్పల గ్రామ శివారు పెట్రోల్ బంకు సమీపంలో బైకు పై నుంచి పడి ఓ వ్యక్తి తీవ్ర గాయాలు పాలైన ఘటన సోమవారం చోటు చేసుకుంది. అడిగొప్పల గ్రామా నికి చందిన కేసానపల్లి రమేష్ (25) బేల్దారి పని చేసుకుంటూ జీవిస్తుంటాడు. అడిగొప్పల నుండి దుర్గికి బైక్ పై వెళ్తున్న క్రమంలో రోడ్డు పైన ఏర్పాటు చేసిన స్పీడ్ కంట్రోల్ డ్రమ్ములను ఢీకొని కింద పడిపోయాడు. తలకు తీవ్ర గాయమైంది. స్థానికులు 108కి ఫోన్ చేయగా సిబ్బంది వచ్చి మాచర్ల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పరిస్థితి విషమించటంతో మెరుగైన వైద్యం కోసం నర్సరావుపేట హాస్పిటల్‌కు తరలించారు.

సర్దార్ కాసు వెంగళరెడ్డికి నివాళి



పిడుగురాళ్ల: సర్దార్ కాసు వెంగళరెడ్డి 43వ వర్ధంతిని పట్టణ సమీపంలోని కొండమోడు జంక్షన్ వద్ద సోమవారం ఘనంగా నిర్వహిం చారు. గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి ఆధ్వర్యంలో మాజీ రాజ్యసభ సభ్యులు సర్దార్ కాసు వెంగళరెడ్డి వర్ధంతికి ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి హాజరై ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. ఆదేవిధంగా అక్కడే ఉన్న దివంగత ముఖ్యమంత్రులు డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, కాసు బ్రహ్మానందరెడ్డి విగ్రహాలకు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్య క్రమంలో పట్టణ, మండల కన్వీనర్ చింతా వెంకట రామారావు, చల్లా పిచ్చిరెడ్డి, మాచ వరం మండల కన్వీనర్ చౌదరి సింగరయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్‌లు కొమ్ముముక్కంటి, షేక్ జైలాబ్దిన్, ముస్లిం మైనార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షులు ఎండీ గఫార్, మాజీ జెడ్పీటీసీ వీరభద్రునిరామిరెడ్డి, మాజీ ఎంపీపీ గండికోట కోటేశ్వరరావు, వైఎస్ ఎంపీపీ గార్లపాటి వెంక టేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

గాదెవారిపల్లెలో రైతు ఆత్మహత్య

కారెంపూడి: మండలంలోని గాదెవారిపల్లె గ్రామంలో రైతు కూరాకుల ప్రసాద్ (41) సోమవారం ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహ త్యకు పాల్పడ్డాడు. అప్పుల బాధతోనే తమ కుమారుడు ఆత్మహత్య చేసుకున్నాడని ప్రసాద్ తల్లిదండ్రులు తెలిపారు. గత మూడే ళ్లుగా సాగు చేసిన మిర్చి పంటకు చీడపీడలు సోకి సరైనా దిగుబడులు రాలేదని దీంతో పెట్టుబడులకు తెచ్చిన అప్పులు మిగిలిపో యాయని ఆ అప్పులు ఇప్పుడు సుమారు రూ.7 లక్షలున్నాయని వారు తెలిపారు. సొం త పొలం ఎకరం, మరో ఎకరం రూ.20 వేలకు కౌలుకు తీసుకుని మూడేళ్లుగా వరుసగా మిర్చి సాగు చేశాడు. గత రెండేళ్ల సాగులో నష్టాలు వచ్చాయని ఈ ఏడాది కూడా దిగుబడి రెండెకరాలలో కూడా మొత్తం 9 క్వింటాళ్లు మాత్రమే వచ్చిందని చెప్పారు. పంటకు నల్లి సోకి పంట సరైన దిగుబడి రాలేదు. ఇదిలా ఉంటే ఆయన భార్య అనా రోగ్య సమస్యను తట్టుకోలేక 8 ఏళ్ల క్రితం ఆత్మహత్యకు పాల్పడిందని అప్పటి నుంచి ఆ మనోవేదన కూడా అతనికి ఉందంటున్నారు. ప్రసాద్‌కు 11 ఏళ్ల కుమారుడు వేణు ఉన్నారు. ఘటన విషయమై గ్రామ సచివాలయ పోలీస్ కారెంపూడి పోలీస్ స్టేషన్ అధికారులకు సమాచారం అందించారు. వీఆర్వో పి సైదులు సమాచారాన్ని తహసీల్దార్ శ్రీనివాస్‌కు తెలి పారు. ఈ నేపథ్యంలో ఈ ఘటనపై పోలీస్ రెవెన్యూ అధికారులు విచారిస్తున్నారు.

రైతులకు సకాలంలో రుణాలిప్పించండి

వెల్దుర్తి: సొసైటీ బ్యాంకు ద్వారా రైతులకు సకాలం లో రుణాలిప్పించాలని మూడు జిల్లా వైఎస్సార్ సీపీ రీజనల్ కో ఆర్డినేటర్ పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కండ్లకుంట గ్రామంలోని సొసైటీ అధ్యక్ష పదవి చేపట్టిన కార్యక్ర మంలో పాల్గొని ఆయన మాట్లాడారు. రైతులకు సొసైటీల ద్వారా ఋణాలిప్పించటంతో పాటు ఎరువులు, పురుగు మందులూ అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. నూతనంగా సొసైటీ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన తాడికొండ పుల్లా రెడ్డిని శాలువ కప్పి పూలమాలలు వేసి అభినందిం చారు. పార్టీలో కష్టపడి పనిచేస్తే పదవులు వాటం తట అవే వస్తాయన్నారు. చేపట్టిన పదవులకు వన్నె తీసుకొచ్చే విధంగా కష్టపడి పనిచేయాలన్నారు. రైతుల అభివృద్ధి కోసం చర్యలు తీసుకోవాలన్నారు. అధ్యక్ష పదవి బాధ్యతలు చేపట్టిన పుల్లారెడ్డి మాట్లాడుతూ రైతులకు ఋణాలిప్పేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ పదవి రావటానికి కారకులైన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృ ష్ణారెడ్డి, మూడు జిల్లా వైఎస్సార్ సీపీ రీజనల్ కో ఆర్డినేటర్ పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. రైతులకు ఋణాలిప్పించేందుకు ఉన్న తాధికారులతో మాట్లాడి వారికి కావాల్సిన ఋణంతో పాటు ఎరువులు, పురుగుమందులు



కండ్లకుంట సొసైటీ అధ్యక్ష బాధ్యతలు స్వీకరిస్తున్న తాడికొండ పుల్లారెడ్డి, పీవీఆర్

అందించేందుకు కృషి చేస్తానన్నారు. ముందుగా సొసైటీ కార్యదర్శి ఈడెబోయిన వెంకటేశ్వర్లు, నూతనంగా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన పుల్లారె డ్డిచే రికార్డులో సంతకం చేయించి అభినందిం చారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయి మార్కొండా రెడ్డి, మాచర్ల మార్కెట్ యార్డు చైర్మన్ తాడి వెం కటేశ్వరరెడ్డి, మండల పరిషత్ అధ్యక్షుడు చింతా శివరామయ్య, మాజీ జెడ్పిటీసీ బొమ్మిరెడ్డి సుబ్బారెడ్డి, ఉపాధ్యక్షులు రాయంకుల గోపాల్, అలుగుమల్లి సంజీవరెడ్డి, సర్పంచ్‌లు పిన్నెల్లి వెం కటరెడ్డి, బూడిద వెంకటేశ్వర్లు, శీలం సైదారెడ్డి, చల్లా శ్రీనివాసరావు, ఏగయ్య, వైఎస్సార్ సీపీ నాయకులు తదితరులున్నారు.

వైభవంగా జనార్ధనస్వామి కల్యాణోత్సవం

కారెంపూడి: మండలంలోని చింతపల్లి గ్రామంలో శ్రీదేవి భూదేవి సమేత జనార్ధనస్వామివారి తిరు కల్యాణోత్సవం సోమవారం వైభవంగా జరిగింది. యాజ్ఞీకులు కొండవీటి వేణుగోపాలాచార్యులు, ఆలయ అర్చకులు మారేపల్లి జగదీష్‌బాబులు స్వామి వారి కల్యాణాన్ని పాంచరాత్ర ఆగమశాస్త్ర ప్రకారం జరిపించారు. భక్త దంపతులు పీటలపై కూర్చుని స్వామి వారి కల్యాణంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చింతపల్లి గ్రామస్తులు ఉమ్మడిగా భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ ఈఓ సైదమ్మభాయి పర్యవేక్షణలో ఏర్పాట్లు జరిగాయి. గత శనివారం అంకుర్పాణహో మంతో గ్రామంలో జనార్ధనస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఆదివారం పంచామృతాభిషేకాలు, విష్ణుసహస్రనామస్తోత్ర



కల్యాణోత్సవంలో శ్రీదేవి,భూదేవి సమేత జనార్ధనస్వామి

పారాయణం తదితర పూజాకార్యాక్రమాలు జరి గాయి. మంగళవారం మహాపూర్ణాహుతి, చక్రస్నా నం, మహదాశీర్వచనంతో బ్రహ్మోత్సవాలు ముగు స్తాయని అర్చకులు తెలిపారు.

సిబ్బంది సేవాభావంతో పనిచేయాలి

వెల్దుర్తి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతుల పట్ల ప్రేమతో ఆర్‌బికె వ్యవస్థను తీసుకొచ్చారని, ఈ వ్యవస్థ ద్వారా రైతులకు అన్ని రకాల సేవలు అం దించాలని పల్నాడు జిల్లా వ్యవసాయ సలహా మం డలి చైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డి, మాచర్ల మార్కెట్ యార్డు చైర్మన్ తాడి వెంకటేశ్వరరెడ్డి, మం డల పరిషత్ అధ్యక్షుడు చింతా శివరామయ్యలు సచివాలయ సిబ్బందికి పలు సూచనలు చేశారు. సోమవారం గుండ్లపాడు, కండ్లకుంట రైతు భరోసా కేంద్రాలలలోని రికార్డులను తనిఖీ చేశారు. రైతులకు సకాలంలో ఎరువులు, పురుగుమందులు, డ్రైవాన్ స్ప్రేయర్లు అందించాలన్నారు. ప్రతి ఒక్క రైతుకు భూసార పరీక్షలు చేయించి ఆ భూములలో ఏ ఏ పంటలు వేయాలనే సూచనలు చేయాల న్నారు. ఈ నెల 8వ తేదీ లోపు రైతు భరోసా కేంద్రా లలో పిఎం కిసాన్ పథకానికి ఈకెవైసి చేయించుకో వాలన్నారు. పంటల బీమాకు కెవైసి చేయించుకో వాలన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలను రైతులకు అందే విదంగా చర్యలు తీసు



మాట్లాడుతున్న సాయి మార్కొండారెడ్డి

కోవాలన్నారు. కౌలు కార్డులను ఈ నెల 8వ తేది లోపు తయారు చేయాలన్నారు. ఆర్‌బికె సిబ్బంది రైతులకు సరైన సహకారం అందించకపోతే చర్యలు తీసుకోవటంలో వెనుకబాడబోమన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు తోట నారాయణ, పిన్నెల్లి వెంకటరెడ్డి, మోదుగుల వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీ అలుగుమల్లి సంజీవరెడ్డి, మండల వ్యవ సాయ సలహా మండలి చైర్మన్ మేకల కోటిరెడ్డి, పులుసు నారాయణరెడ్డి, ఎఓ ఉల్లారెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు సందీప్, శివాబాయి తదితరులున్నారు.

ఉపాధి పనులను సకాలంలో పూర్తి చేయాలి

ఎంపీడీఓ షేక్ గౌసియా బేగం

రెంటచింతల: మండలంలోని వివిధ గ్రామాల్లో మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద 2023-2024 సంవత్సరంలో గుర్తిం చిన పనులను ప్రభుత్వ నిబంధనల మేరకు సకా లంలో పూర్తి చేయాలని ఎంపీడీఓ షేక్ గౌసియాబేగం అన్నారు. సోమవారం మండల పరిధిలోని తుమ్మకోట గ్రామ శివార్లో ఉపాధిహామీ పథకం కింద చేపట్టిన మల్లవరం మేజర్ కాల్వ అభి వృద్ధి పనులను ఆమె పరిశీలించి మాట్లాడారు. నియమనిబంధనల మేరకు ఉపాధి పనులను చేప ట్టాలని సూచించారు. సుమారు రూ.8.24 లక్షల విలువైన ఈ మేజర్ కాలువ అభివృద్ధి పనులను 156 మంది కూలీలతో చేపట్టినట్లు తెలిపారు. మం డల పరిధిలోని గ్రామాల్లో 2023 -2024 సంబం ధించి ఉపాధి హామీ పథకం కింద రూ.8.50 కోట్లకు విలువైన 228 పనులకు ప్రభుత్వం నుంచి ఇప్పటికే అనుమతి అభించిందన్నారు. మరో 186 పనులను కూడా గుర్తించడం జరిగిందన్నారు. ప్రస్తుతం



ఉపాధిహామీ మేజర్ కాల్వ అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ

ఒక్కొక్క గ్రామంలో 300 నుంచి 450 మంది ఉపాధి పనులకు వస్తున్నారన్నారు. ఈ సంఖ్య రానున్న రోజుల్లో 600 నుంచి 800 వరకు పెరిగే అవకాశం ఉందన్నారు. గ్రామాల్లో జాబ్‌కార్డు కలిగిన వారు పని అడిగిన వెంటనే వారికి పనిని చూపించాల్సిన బాధ్యత ఎఫ్ఏలదేనన్నారు. అవస రమైతే మరికొన్ని పనులను చేపట్టేందుకు ఎఫ్ఏలు సిద్ధంగా ఉండాలన్నారు. ఏపిఓ జయచంద్రకు మార్, టిఏ వెంకయ్య, ఎఫ్ఏ తదితరలున్నారు.

ట్రాఫిక్ సమస్యకు ఉపశమనం

- జూన్ 30 కల్లా పూర్తిస్థాయిలో బైపాస్‌ను ఏర్పాటు చేయాలి
- బైపాస్ రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

పిడుగురాళ్ల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిడుగురాళ్ల పట్టణం అభివృద్ధికి చేపడుతున్న మౌలిక వసతులతోపాటు ప్రధాన ట్రాఫిక్ సమ స్యను కూడా పరిష్కరించడం జరుగుతుందని గుర జాల నియోజకవర్గ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని నూతనంగా నిర్మించిన బైపాస్‌రోడ్డును ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి సోమవారం పరిశీలించి రోడ్డును ప్రారంభించారు. ముందుగా బైపాస్ రోడ్డు నుంచి వెళ్లే రూట్ మ్యాప్‌ను పరిశీలించి పల్నాడు జిల్లా ఎస్పీ రవిశం కర్, నామ్ ఎక్స్‌ప్రెస్ హైవే ప్రైవేట్ లిమిటెడ్ ప్రతి నిధులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి మాట్లాడుతూ నాలుగు సంవత్సరాల నుంచి బైపాస్‌కు ఉన్న అవరోదాలని తొలగించు కుంటూ వచ్చామన్నారు. గత నెల ఏప్రిల్ 14వ తేదీన బైపాస్ రోడ్డు నిర్మాణాన్ని యజమాన్యం పూర్తి చేస్తామని చెప్పింది. పూర్తి చేయకపోవడంతో ప్రజా ఉద్యమాన్ని పెద్ద సంఖ్యలో లెవనెత్తటం జరిగిందన్నారు. ఆ రోజు క్యూబ్ లిమిటెడ్ ముం దుకు వచ్చి జూన్ 30 కల్లా బైపాస్ రోడ్డును పూర్తిస్థా



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి, పల్నాడు జిల్లా ఎస్పీ వై రవిశంకర్

యిలో అందుబాటులోకి తీసుకొని వస్తామని ప్రజల సమక్షంలో హామీ ఇచ్చారు. అయితే ఈ రోజు జిల్లా ఉన్నతాధికారుల సమక్షంలో, ప్రజల సమక్షంలో అప్పటి వరకు ట్రాఫిక్ సమస్యను ఎం తో కొంత పరిష్కరించాలని డిమాండ్ చేయటం జరి గింది. అప్పుడు ఎస్పీ, ప్రజలు, మీడియా సమక్షం లో ట్రాఫిక్ డ్రైవర్స్ కోసం ఖలీల్ దాబా నుంచి పిల్లుట్ల రోడ్డు జంక్షన్, పోలీస్ స్టేషన్ మీదుగా వాహ నాలు తరలిస్తే పిడుగురాళ్ల పట్టణానికి ఎంతో కొం త ట్రాఫిక్ సమస్య పరిష్కారం అవుతుందని, ఉప సమనం కలుగుతుందని, అలాగే ఐలాండ్ సెంట ర్‌కు ట్రాఫిక్ సమస్య తగ్గుందన్నారు. హైదరాబాద్ నుంచి వచ్చే వాహనాలు, అద్దంకి, గుంటూరు నుం చి వచ్చే వాహనాలను కూడా పోలీస్ స్టేషన్ వైపు నుంచి బైపాస్‌రోడ్డు నుంచే ట్రాఫిక్‌కు డైవర్ట్ చేసి పిల్లుట్ల రోడ్డు నుంచి బైపాస్ రోడ్డుకు ట్రాఫిక్ ను పంపిస్తే పిడుగురాళ్లకు చాలా వరకు ట్రాఫిక్ సమస్య తగ్గుతుందన్నారు. ఒక వారం రోజు లపాటు ఈ రూట్ మ్యాప్ ద్వారాట్రైరన్ చూడటం జరుగుతుందని అధికారులు తెలిపారని తెలియజే శారు. ఇది అవసరం లేకుండానే ఎస్పీ రవిశంకర్ ఆధ్వర్యంలో పిల్లుట్ల రోడ్డులో ఆటోలను, అక్రమణ లను తొలగిస్తే పిల్లుట్ల రోడ్డు నుంచే వాహనాల రాకపోకలు జరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. జూన్ 30వ తేదీ లోగా బైపాస్ రోడ్డు పూర్తిగా నిర్మించి క్యూబ్ లిమిటెడ్ వారు మాట నిల బెట్టుకోవాలని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి సూచిం చారు. ఎట్టి పరిస్థితిలో పిడుగురాళ్ల పట్టణ బైపాస్ రోడ్డు నుంచి ట్రాఫిక్‌ను పంపించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ భారీ ఉద్యమం చేపడుతుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి తెలియజేశారు. అమ రణ నిరాహార దీక్షలు, టోల్ నిలిపివేస్తామని తెలి యజేశారు. ఇప్పుడు బైపాస్ రోడ్డు డైవర్షన్ వల్ల 50 నుంచి 60 శాతం ట్రాఫిక్ సమస్య నుంచి ఉపస మనం పొందుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మానికి సహకరించిన పల్నాడు జిల్లా ఎస్పీ రవిశం కర్, గురజాల డీఎస్పీ పల్లపు రాజు, పట్టణ పోలీస్ సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఖలీల్ దాబా వద్ద ఏర్పాటు చేసిన జం క్షన్ వద్ద బైపాస్ రోడ్డును ఎమ్మెల్యే లారీ డ్రైవర్లకు కరచాలనం చేసి, అభివాదం తెలుపుకుంటూ ప్రారంభించారు.

ఘనంగా మే డే దినోత్సవం

మాచర్ల: పేద వర్గాలకు కార్మికవర్గాల ప్రయోజ నాలు కాపాడేందుకు మే డే ప్రతి సంవత్సరం నిర్వ హిస్తారని పల్నాడు జిల్లా వైఎస్సార్ సీపీ అధ్య క్షుడు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. సోమవారం మే డే సందర్భంగా వైఎ స్సార్ సీపీ క్యాంపు కార్యాలయంలో ట్రేడ్ యూని యన్ నాయకులు కందుకూరి రత్నరాజు, కంభం పాటి మోషేల ఆధ్వర్యంలో మే డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పిఆర్కే కేక్ కట్ చేసి మాట్లాడారు. నియోజక వర్గంలోని కార్మికు లందరికీ మే డే శుభాకాంక్షలు పిఆర్కే తెలియ పరచి స్వయంగా ప్రతి కార్మికుడికి అందజేసి మే డే శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మున్సి పల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, వైస్ చైర్మన్ పోలూరి నరసింహారావు, రాష్ట్ర లెదర్ పార్కు డైరె క్టర్ బూదాల మరియమ్మ, కౌన్సిలర్లు మందా సం తోష్, మాచర్ల చిన ఏసోబు, సురేష్, ఎంఆర్ఎఫ్ రామాంజిరెడ్డి, వేల్పుల గురవయ్య, షేక్ కరిముల్లా, కో ఆప్షన్ సభ్యులు షేక్ యాసిన్, అల్లి జీవన్, వైఎస్సార్‌సీపీ నాయకులు నట్టువ రాధాకృ ష్ణ, అప్పి శ్రీను, మారెపోగు రాము, మందా దాసు,మాచర్ల చిన కోటి, లాజరస్, అన్నారావుతో పాటు పలు వార్డులకు చెందిన కార్మిక సంఘ నాయకులు పాల్గొన్నారు.

రెంటచింతల: రెంటచింతలలో మేడే సందర్భంగా సోమవారం వాడవాడల అరుణ పతాకాలు రెపరె పలాడాయి. సీపీఐ స్థూపం వద్ద మండల కార్యదర్శి కేతావత్ రంగనాయకులు, ఎంసీ పీఐయూ కార్యాలయం వద్ద డివిజన్ కార్యదర్శి ఎం.నాగేశ్వరరావు, జెట్టిపాలెం గ్రామంలో సీపీఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్ మేడేను పురస్కరించుకుని జండాలను ఎగురవేసి



మే డే సందర్భంగా కేక్ కట్ చేస్తున్న ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

విప్లవ నినాదాలు చేసి మాట్లాడారు. ప్రపంచ వ్యాప్తంగా కార్మిక వర్గప్రజలపై సామ్రాజ్యవాదం దోపిడి ఆదిపత్యాన్ని చలాయిస్తు శ్రామిక ప్రజల కష్టార్జితాన్ని కొల్లగొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్రమోడీ కార్మికహక్కులను హరించే కార్మిక వ్యతి రేక చట్టాలను తీసుకు వస్తున్నారని మండిప డ్డారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువ చ్చిన కార్మిక, రైతు వ్యతిరేక చట్టాలను విరమించుకునే వరకు కార్మికులు, రైతులు, రైతుకూలీలు కలిసి ఉద్యమాలు చేయాలని పిలుపుని చ్చారు. కార్యక్రమా లలో సీపీఐ గురజాల



మేడే జండాను ఎగురవేసి విప్లవ నినాదాలు చేస్తున్న మండల కార్యదర్శిరంగనాయకులు

పట్టణ కార్యదర్శి పిచ్చయ్య, సామ్యూల్ జాన్, మామిడి లాజర్, ఏలూరి నాగార్జున, చేవూరి శ్రీని వాసరావు, దేరంగుల శ్రీనివాసరావు, తమ్మిశెట్టి లక్ష్మయ్య, దేరంగుల శివ, తమ్మిశెట్టి నాగరాజు, తమ్మిశెట్టి గురువులు, యలమంద, డి.ఆదాం తదితరులు పాల్గొన్నారు.